క్లుప్తంగా

గణితంలో డాక్టరేట్

నల్లగొండ రూరల్ : గణిత విభాగంలో పరిశోధన చేసినందుకుగాను మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ చెందిన బండ నరసింహారెడ్డికి సోమవారం ఎంజీ యూనివర్సిటీలో వీసీ గోపాల్‌రెడ్డి డాక్టరేట్ పట్టా అందజేశారు. గణిత విభాగం అధ్యాపకుడు మద్దిలేటి పర్యవేక్షణలో ఎ న్యూమరికల్ అప్రోచ్ టూ ఎమ్‌హెచ్‌డీ నానో ఫ్లూయిడ్ ఫ్లో ప్రాబ్లమ్స్ ఓవర్ ఎ స్ట్రెచ్చింగ్ షీట్ విత్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను నరసింహారెడ్డికి డాక్టరేట్ లభించింది.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నార్కట్‌పల్లి : మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన జెడిగ సందీప్‌కు మంజూరైన రూ.60 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొండ సౌమ్య రమేష్, కన్నెబోయిన సైదులు, కరుణాకర్‌రెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు.

స్నేహితుడికి చేయూత



నగదు అందజేస్తున్న స్నేహితులు

శాలిగౌరారం : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కంటి చూపు కోల్పోయిన సహచరుడికి అతడి స్నేహితులు బాసటగా నిలిచారు. మండలంలోని అడ్లూరు గ్రామానికి చెందిన బోడ వినోద్‌కుమార్ ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కంటిచూపు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న అతడితోపాటు 2006–07 సంవత్సరంలో ఎస్సెస్సీ చదువుకున్న స్నేహితులు సోమవారం రూ.28,500 నగదును వినోద్‌కుమార్ దంపతులకు అందించారు. ఈ కార్యక్రమంలో వేముల శివశంకర్, రావుల సతీష్, పులిగిళ్ళ గణేష్, వీరయ్య, పాక నరేష్, మొలుగూరి రమేష్, ధీటి చంద్రశేఖర్, బొల్లేపల్లి స్వామి పాల్గొన్నారు.

పనులు నాణ్యతగా చేపట్టాలి

నాంపల్లి : సీసీ రోడ్ల పనులు నాణ్యతగా చేపట్టేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో సీసీ రోడ్ల పనులకు సోమవారం వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. అనంతరం మేళ్లవాయి గ్రామంలో ఎక్సైజు శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ శేషుకుమార్, నాయకులు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, శీలం జగన్‌మోహన్‌రెడ్డి, కత్తి శివరెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీలను మభ్యపెట్టేందుకే ఆర్థిక సహాయం

రామగిరి(నల్లగొండ) : బీసీలను మభ్యపెట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సహాయం ప్రకటించిందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం తిప్పర్తి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మండల అధ్యక్షుడు గుండా వినయ్‌కుమార్, దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడు గాలి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గంగాధర్, రాజు, ప్రధాన కార్యదర్శి వంగూరి రవి పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

చండూరు(గట్టుప్పల్) : అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన గట్టుప్పల్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఇళ్ల స్థలాలు కలిగిన వారికి రూ.5 లక్షల వరకు ఆర్థికసాయం, నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు అందించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, కక్కునూరి నగేష్, ఖమ్మం రాములు, అచ్చిన శ్రీనివాస్ ఉన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

శాలిగౌరారం : శాలిగౌరారం లయన్స్‌క్లబ్ మొదటి చార్టర్‌నైట్, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం రాత్రి జరిగింది. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మారం వేణుగోపాల్‌రెడ్డితోపాటు కార్యవర్గంతో లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, డిజి యానాల మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్‌క్లబ్ రాష్ట్ర జీఎస్‌టీ మల్టిపుల్ కోఆర్డినేటర్ గోలి అమరేందర్‌రెడ్డి, క్లబ్ జీఎల్‌టీ కోఆర్డినేటర్ కేవీ ప్రసాద్, జీఎస్‌టీ కోఆర్డినేటర్ జెల్లా దశరథ, చైర్మన్ దాచెపల్లి ప్రకాశ్, బచ్చుపల్లి రవీందర్‌రావు, జోనల్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, అశోక్, వెంకన్న, డీసీలు పాల్గొన్నారు.

యోగా వాక్

నల్లగొండ టౌన్ : ఈ నెల 21న జరిగే తొమ్మిదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సోమవారం ఎన్‌జీ కాలేజ్ నుంచి చిన వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ వరకు భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో యోగావాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు నాగులపల్లి శ్యాంసుందర్ మాట్లాడుతూ 21న నల్లగొండలోని చిన వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్లో యోగా డే నిర్వహిస్తామని తెలిపారు. యోగా గురువులు తదితరులు పాల్గొన్నారు.

చెట్లతోనే మానవ జాతి మనుగడ

- పట్టణాల్లో, గ్రామాల్లో హరితోత్సవం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



నల్లగొండ పట్టణంలో మొక్కకు నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



చిట్యాల: గుండ్రాంపల్లిలో మొక్కనాటుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి, జెడ్పీ చైర్మన్

చండూరు : ప్రతి వ్యక్తి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, చెట్ల పైనే మానవ జాతి మనుగడ ఆధారపడి ఉందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం సందర్భంగా చండూరు మున్సిపాలిటీలో సోమవారం ఆయన మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ 2014 సంవత్సరానికి ముందు మునుగోడు ప్రాంతం ఎడారిగా ఉండేదని, అనంతరం అభివృద్ధిలో వేగం పెరిగిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ, వెంకన్న, పీఏసీఎస్ చైర్‌పర్సన్ కోడి సుష్మ వెంకన్న, కమిషనర్ మొయిజుద్దీన్, ఎంపీడీఓ యాకూబ్ నాయక్, వెంకన్న, సర్పంచులు పాల్గొన్నారు.

ఆకుపచ్చ తెలంగాణగా ఆవిష్కరించడమే లక్ష్యం

రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా ఆవిష్కరించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పుల్లెంల, బంగారిగడ్డ గ్రామాల్లో ఖర్జూర, ఈత చెట్లను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మికులకు చేయూతనిచ్చేందుకు గ్రామాల్లో విరివిగా ఖర్జూర, ఈత చెట్లను పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ సంతోష్, సీఐ మల్లయ్య, ఎస్‌ఐ గురువయ్య, ఎస్‌ఐ అఖిల్, సర్పంచులు బొబ్బలి సంధ్య, పల్లె వెంకటేష్, మండల నాయకులు బొడ్డు సతీష్ గౌడ్, చెర్కు లింగం గౌడ్, శంకర్, రాములు, కేశవులు, లోకేష్ పాల్గొన్నారు.

చండూరు, గట్టుప్పల మండలాల్లో..

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం కార్యక్రమం సోమవారం గట్టుప్పల్, చండూరు మండలాల్లో కొనసాగింది. ఆయా గ్రామాల్లో అధికారులు, సర్పంచులు మొక్కలు నాటారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో తహసీల్దారు లావణ్య, సర్పంచ్ ఇడెం రోజా, చండూరు మండలంలో తహసీల్దార్ అర్చనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ముందుచూపుతో నీలగిరిలో పచ్చదనం

నల్లగొండ టూటౌన్ : కేసీఆర్ ముందు చూపుతోనే నేడు నీలగిరిలో పచ్చదనం పర్చుకుందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ముషంపల్లి రోడ్డు 7వ వార్డు పట్టణ ప్రకృతి వనంలో మున్సిపాలిటీ, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తాతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ పిలుపు మేరకు నల్లగొండలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 2014 నుంచి లక్షలాది మొక్కలు నాటామని తెలిపారు. రాంనగర్ పార్కు, రాజీవ్ పార్కులను అభివృద్ధి చేశామని, కొత్తగా చర్లపల్లిలో 13.5 ఎకరాల భూమిలో కేసీఆర్ అర్బన్ పార్కు ఏర్పాటు చేశామన్నారు.అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటికే 7.2 లక్షల మొక్కలు పంపిణీ చేశామని, పట్టణంలో 34 ప్రకృతి వనాలు, రెండు బృహత్ పట్టణ ప్రకృతి వనాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి, అటవీశాఖ అధికారి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు భవానీ గణేశ్, అభిమన్యు శ్రీనివాస్, పూజిత శ్రీనివాస్, ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అటవీశాతాన్ని పెంచడమే హరితహారం లక్ష్యం

రామగిరి(నల్లగొండ) : అటవీ శాతాన్ని పెంచడమే హరితహారం లక్ష్యమని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి అన్నారు. సోమవారం తిప్పర్తి మండలంలో జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తిప్పర్తి, రామలింగాలగూడెం గ్రామాల్లో హరితోత్సవంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు, ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, ఎంపీఓ నరసింహస్వామి, ఎంపీటీసీ ముత్తినేని అనూషనాగేశ్వరరావు, సర్పంచ్ ముత్తినేని శ్రీదేవి శ్యాంసుదర్, రొట్టెల రమేష్, జాకటి మోష పాల్గొన్నారు.

చిట్యాల : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం, మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో సోమవారం హరితోత్సవం నిర్వహించారు. శివనేనిగూడెంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఉరుమడ్ల గ్రామంలో సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి మొక్కలు నాటి నీరు పోశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట పద్మ బోందయ్య, రుద్రవరం పద్మ యాదయ్య, ఉయ్యాల నాగరాజుగౌడ్, మర్రి రమేష్ పాల్గొన్నారు.

హరితహారంతో పెరిగిన పచ్చదనం

హరితహారం కార్యక్రమం ద్వారా చేపట్టిన మొక్కల పెంపకంతో రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనం పెరిగిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సీఎం కేసీఆర్ నాటిన వేప మొక్కకు హరిత దినోత్సవం సందర్భంగా జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డితో కలిసి సోమవారం ఆయన నీరు పోశారు. అనంతరం వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలను నాటి పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ కాళిందిని, ఎంపీపీ కొలను సునిత వెంకటేష్‌గౌడ్, సర్పంచ్ రత్నం పుష్ప నర్సింహ, ఎంపీటీసీ దుబ్బ పద్మకుమార్, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ బి.లాజర్, ఏంపీఓ పద్మ, ఏపీఎం శ్రీలత పాల్గొన్నారు.



తిప్పర్తి మండలం రామలింగాలగూడెంలో..



కనగల్‌లో..

కనగల్ : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గ్రామగ్రామాన హరితహారం కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, సర్పంచ్ నర్సింగ్ సునితాకృష్ణయ్యగౌడ్‌లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, ఎంఈఓ తరి రాములు, ఎంపీటీసీ పాలకూరి సైదులు, కార్యదర్శి పాలవర్తి ఆశ, ఏపీఓ సుధాకర్, నక్క వెంకన్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



చండూరులో మొక్కకు నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

మొక్కలు నాటడం వల్లనే సకాలంలో వర్షాలు కురుస్తున్నాయి

నార్కట్‌పల్లి : హరితహారం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో కోట్ల సంఖ్యలో మొక్కలు నాటడం వల్లనే సకాలంలో వర్షాలు కురుస్తున్నాయని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవం నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని సోమవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం వల్ల అటవీ శాతం పెరిగి వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయని అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి రాంబాబు, ఎంపీడీఓ యాదగిరి, ఎంపీటీసీలు మేకల రాజిరెడ్డి, ముత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, పావని శ్రీధర్, అశోక్‌రెడ్డి, సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, ఉప సర్పంచ్ స్వామి పాల్గొన్నారు.

కేతేపల్లి : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా సోమవారం హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో హరితహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పలుచోట్ల మొక్కలు నాటి నీళ్లు పోశారు. జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత సురేష్, ఎంపీడీఓ లక్ష్మారెడ్డి, ఏపీఓ సురేందర్, స్థానిక సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల వ్యాప్తంగా తెలంగాణ హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. జెడ్పీటీసీ తరాల బలరాములు, ఎంపీడీఓ పోరెళ్ల సునిత, ఎంపీఓ అథర్‌ఫర్వేజ్, ఏపీఓ రాంమోహన్, ఏపీఎం వినోద, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మర్రిగూడ : రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి. ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, ఏపీఓ వెంకటేశం, సర్పంచ్‌లు నల్ల యాదయ్య, మునగాల సుధాకర్‌రావు, వెన్నమల్ల వెంకటమ్మమధుకర్, పీఏసీఎస్ చైర్మన్లు పందుల యాదయ్య, బాలం నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : మునుగోడులోని పంచాయతీరాజ్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, మండల ప్రత్యేక అధికారి యాదగిరి, ఎంపీడీఓ ఆర్.భాస్కర్‌గౌడ్, పంచాయతీరాజ్ డీఈ రఘుపతి, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపీఓ సుమలత, ఏఈ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ పాల్గొన్నారు.



నార్కట్‌పల్లిలో..



కేతేపల్లిలో..



మునుగోడులో..



మర్రిగూడలో..

నేడు ఎమ్మెల్యే పర్యటన

శాలిగౌరారం : తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మంగళవారం శాలిగౌరారం మండలంలో పర్యటించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న సోమవారం తెలిపారు. రూ. 3 కోట్ల వ్యయంతో పావురాలగూడెం–చొల్లగూడెం ఆర్‌అండ్‌బీ బీటీరోడ్డు రెన్యూవల్ పనులను ప్రారంభిస్తారన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో పీఏసీఎస్ భవన శంకుస్థాపన, జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరగనున్న విద్యా దినోత్సవంలో పాల్గొంటారన్నారు. రూ. 2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న తక్కెళ్ళపహాడ్–మనిమద్దె బీటీరోడ్డు రెన్యూవల్ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

మహిళా కన్వీనర్‌గా రాణి

చిట్యాల : యువ సంఘర్షణ ఫౌండేషన్ చిట్యాల మండల మహిళా విభాగం కన్వీనర్‌గా పెద్దకాపర్తి గ్రామానికి చెందిన పొలాది రాణి, కో కన్వీనర్‌గా మునుకుంట్ల కవిత నియమితులయ్యారు. సోమవారం వారికి ఫౌండేషన్ అధ్యక్షుడు అనుమోజు రామాచారి నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్ తుంగతుర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక

శాలిగౌరారం : మండలంలోని వల్లాల గ్రామంలో గల ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ఎన్‌సీసీ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ఎన్‌సీసీ అధికారి శీలం భద్రయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుంకి సాహితీ, జాల శ్రేష్ఠ, వనమా ప్రణీత, షేక్ అబ్దుల్‌హకీంలు స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. విద్యార్థులకు సంవత్సరానికి రూ. 6వేలు ఉపకార వేతనం అందనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ రాగిణి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపీ కోమటిరెడ్డి ఆర్థికసాయం

కనగల్ : పానుగోడు గ్రామానికి చెందిన జోగు శంకర్ నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శంకర్ కుటుంబాన్ని ఇటీవల భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పరామర్శించి లక్ష ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. సోమవారం ఆర్థిక సహాయాన్ని ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులతో బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. మాజీ ఎంపీటీసీ వర్సనబోయిన రాజీవ్, గ్రామశాఖ అధ్యక్షుడు దొంతరబోయిన శివకుమార్, పులకరం సత్యనారాయణ, ఆరెళ్ల యాదయ్య, పాశం రాజు, గణేశ్, బండమీది పిచ్చయ్య, నర్సింహ పాల్గొన్నారు.

బెంచీలు, ల్యాప్‌టాప్‌లు బహూకరణ

కనగల్ : హైదరాబాద్‌కు చెందిన ఎలైట్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో దోరెపల్లి గ్రామానికి చెందిన సంస్థ సభ్యుడు అయితగోని సురేష్‌బాబు ప్రోత్సాహంతో రూ.2.50 లక్షల వ్యయంతో డ్యూయల్ డెస్క్ బెంచీలు, ల్యాప్‌టాప్‌లు, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఇతర సామగ్రిని సోమవారం దోరెపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందజేశారు. దోరెపల్లి సర్పంచ్,అయితగోని యాదయ్యగౌడ్, హెచ్‌ఎం దామోదర్, స్వామిగౌడ్, ఉప సర్పంచ్ దాసరి వెంకన్న, రమేష్‌గౌడ్, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం



కేక్ కట్ చేస్తున్న చైర్మన్ సంగం రామకృష్ణ

నల్లగొండ టౌన్ : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడలో సంఘమిత్ర కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ముందుందని బ్యాంకు వ్యవస్థాపకుడు, చైర్మన్ సంగం రామకృష్ణ అన్నారు. సోమవారం బ్యాంకు సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా బ్యాంకు ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998 సంవత్సరంలో స్థాపించబడి ఖాతాదారుల సేవే పరమావధిగా పనిచేస్తూ నేటికి 25 సంవత్సరాలను దిగ్విజయంగా పూర్తి చేసుకున్నామన్నారు. బ్యాంకులో రూ.1.35 కోట్లు వాటాధనం, రూ.76.33 కోట్ల డిపాజిట్లు కలిగి ఉన్నామని, ఖాతాదారులకు రూ.60.81 కోట్ల రుణాలు ఇచ్చామన్నారు. 49,168 మంది ఖాతాదారులు ఉన్నారని, బ్యాంకు వ్యాపారం రూ.137.14కోట్ల పైబడి ఉందన్నారు. ఏటీఎం సౌకర్యం కల్పించి సేవలను అందిస్తున్నామన్నారు. బ్యాంకు వైస్ చైర్మన్ ఎంవీ రాఘవరావు, డైరెక్టర్లు పి.చక్రపాణి, ఎస్.ధనుంజయ, పి.చండికేశ్వర్, జి.వెంకటేశ్వర్లు, ఎ.లక్ష్మయ్య, సీఈఓ ఎండీ నజీరుద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు అమలు చేయాలని ధర్నా

నల్లగొండ టౌన్ : మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న వంట కార్మికులకు ఫిబ్రవరి 2023లో వేతనాలు పెంచుతూ జీఓ నంబర్ 8 ని విడుదల చేసిన ప్రభుత్వం నేటికీ అమలుచేయకపోవడం అన్యాయమన్నారు. రాజేశ్వరి, లెనిన్, వెంకటమ్మ, మరియమ్మ, భిక్షపమ్మ, సత్యవతి, గోవిందమ్మ, లక్ష్మమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నల్లగొండలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. -సాక్షి నెట్‌వర్క్

ఓబీసీ కమిటీల నియామకం

నల్లగొండ : మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కమిటీలను జిల్లా చైర్మన్, నల్లగొండ వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రకటించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ ఆదేశాల మేరకు కమిటీలను నియమించినట్లు పరమేష్ తెలిపారు. మునుగోడు నియోజకవర్గ ఓబీ సెల్ చైర్మన్‌గా పగిళ్ళ రాజు, మునుగోడు మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా బొల్లేటి నరసింహాచారి, మర్రిగూడ మండల అధ్యక్షుడిగా భీమనగోని కృష్ణయాదవ్, చండూరు మున్సిపాలిటీ అధ్యక్షుడిగా గందూరి నరసింహ , చండూరు మండల అధ్యక్షుడిగా బుర్కల దశరథ గౌడ్‌ను నియమించారు.

భట్టి పాదయాత్రలో పోటాపోటీగా నినాదాలు



మెయిన్ సెంటర్‌లో పోటాపోటీగా మోహరించిన పార్టీ శ్రేణులు

నకిరేకల్ : సీఎల్పీ నేత భట్టివిక్రమార్క పాదయాత్ర సందర్భంగా సోమవారం రాత్రి నకిరేకల్ మెయిన్‌సెంటర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ పోటాపోటీ నినాదాలతో హోరెత్తిపోయింది. పాదయాత్ర నకిరేకల్ మెయిన్‌సెంటర్‌లోకి చేరుకోగానే పీసీసీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, నేతలు దైద రవీందర్, వేదాసు శ్రీధర్‌లతో పాటు వారి అనుచరులు అందరూ భట్టి ప్రచార రథం పైకి వెళ్లారు. ఆయా నేతల అనుచరులు పోటాపోటీగా నినాదాలు చేశారు. ప్రచార రథంపైకి భట్టి విక్రమార్క వెళ్లేందుకు దారి ఇవ్వలేదు. డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్.. ప్రచార రథంపై ఉన్న వారు ఖాళీ చేయాలని మైక్ ద్వారా విజ్ఞప్తి చేసినప్పటికీ ఎవరూ కిందకు దిగలేదు. దీంతో ప్రత్యామ్నాయంగా మరో రథంపైకి వెళ్లి భట్టివిక్రమార్క తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో మరోమారు పార్టీ కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేయగా వారిని భట్టి విక్రమార్క వారించే ప్రయత్నం చేశారు. ఇక్కడ ఎవరు కూడా అలజడి చేసినా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక శక్తులుగా భావించాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం భట్టి 45 నిమిషాలు మాట్లాడి పార్టీ శ్రేణులలో ఉత్సాహం నింపారు. అంతకు ముందు తాటికల్ ఫ్లైవర్ బ్రిడ్జి వద్ద రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా భట్టి విక్రమార్క కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

చెరువు మట్టి అక్రమంగా తరలించిన వారిపై ఫిర్యాదు

రామగిరి(నల్లగొండ) : చెరువు మట్టిని అక్రమంగా తరలించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తిప్పర్తి మండల ఇరిగేషన్ ఏఈఈ శివరామ్ ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. తిప్పర్తి మండలం పజ్జూరు శివారులో గల గార్ల చెరువును ఆనుకుని చిన్న సూరారంకు చెందిన పెండెం పాండయ్య వ్యవసాయ భూమి ఉంది. ఈ నెల 15వ తేదీన పాండయ్య అనుమతి లేకుండా చెరువు మట్టిని జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో తన వ్యవసాయ భూమికి తరలిస్తుండగా స్థానిక రైతులు, సొసైటీ సభ్యులు ఇరిగేషన్ ఈఈ సురేందర్‌రావుకు ఫిర్యాదు చేశారు. 16న ఇరిగేషన్ అధికారులు చెరువు వద్దకు వచ్చేసరికి చెరువు మట్టి తరలిస్తున్నారు. అడ్డుకోబోయిన సిబ్బందిని పాండయ్య బెదిరించాడు. దీంతో ఈ నెల 17న ఏఈఈ శివరామ్‌ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం సిబ్బందితో కలిసి చెరువు మట్టి తవ్విన ప్రదేశాన్ని అధికారులు పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన రిపోర్టు ప్రకారం పాండయ్యపై చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ ఎస్.ధర్మా తెలిపారు.

పశుమిత్రలకు కనీస వేతనం నిర్ణయించాలి

నల్లగొండ టౌన్ : మూగజీవాలకు అనేక రకాల వైద్య సేవలు అందిస్తున్న పశుమిత్రలకు కనీస వేతనం నిర్ణయించాలని లేదా ఆశ వర్కర్ల మాదిరిగా పారితోషికాలు అమలు చేయాలని తెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన పశుమిత్రల జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. పి.మనీషా, సునిత, శ్రీదేవి, రాధిక, ఆస్మ, మాధవి, మంజుల, దుర్గాభవాని, వై.సరిత, సంధ్య, విజయ, దుర్గ, సుమలత, కవిత, వాణి, మమత, కృష్ణవేణి పాల్గొన్నారు.

బస్సు సర్వీసును పునరుద్ధరించాలి

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి గ్రామానికి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరుతూ ఎంపీటీసీ సిలివేరు విష్ణు సోమవారం నల్లగొండలో ఆర్టీసీ బస్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట కాస రమేస్, అంబల్ల రవిగౌడ్, శేఖర్‌గౌడ్, శ్రీకాంత్, సాయి పాల్గొన్నారు.

అధికారులకు వినతుల వెల్లువ

నల్లగొండ టౌన్ : బీసీలకు ఆర్థిక సహాయం అందించే పథకానికి సంబంధించిన దరఖాస్తు గడువును నెలరోజులపాటు పెంచాలని చేనేత వృత్తిదారుల సమన్వయ కమిటీ ప్రతినిధులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంజి మురళీధర్, బండ శ్రీశైలం, కొండ ఎంకన్న, చెర్కు పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని..

రైతులకు లక్షలోపు రుణాలను వెంటనే మాఫీ చేయాలని కోరుతూ రైతు సంఘం నాయకులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఇన్‌వార్డులో వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం, జిల్లా అధ్యక్షుడు ఎండీ మోహినోద్దీన్, జిల్లా గౌరవాధ్యక్షుడు బంటు వెంకటేశ్వరు తదితరు న్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని..

నల్లగొండ టౌన్ : మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మున్నూరుకాపు సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వాసుదేవుల వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రాన్ని అందజేశారు. నియోజవర్గ ఇన్‌చార్జ్ నాగులపల్లి శ్యాంసుందర్, పట్టణ అధ్యక్షుడు జవ్వాజి ఇంద్రయ్య, కేశవులు, చింతల చంద్రశేఖర్, వీరమల్ల భాస్కర్ పాల్గొన్నారు.

డీఈఓకు..

నల్లగొండ రూరల్ : నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం నాయకులు జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్‌గౌడ్, యాదగిరియాదవ్, రామన్నగౌడ్, నరేష్, హరికృష్ణ, సాయికుమార్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు

నకిరేకల్ : రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాళ ప్రమీల ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మర్రి వెంకటయ్య, వెంకట రంగారెడ్డి, యానాల కృష్ణారెడ్డి, బి. ప్రకాశ్‌రావు, లక్ష్మినర్సు తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించాలని..

మర్రిగూడ : పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు పంపిణీ చేయాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్‌కు వినతిపత్రం అందజేశారు. రాములు, యాదయ్య, ఆదాచారి పాల్గొన్నారు.